ఏపీ ఎన్జీవోస్ ర్యాలీకి మద్దతు

విశాలాంధ్ర-కమలాపురం : ఏపీఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా విజయవాడలో కమలాపురం తాలూకా వర్గం ఏపీఎన్జీవో ప్రెసిడెంట్ నాగలక్ష్మి రెడ్డి సెక్రటరీ వెంకట రత్నం సంగం సభ్యులు మంగళవారం విజయవాడ నగరానికి చేరుకొని ర్యాలీ మద్దతు తెలిపినట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో కమలాపురం తాలూకా అధ్యక్షుడు నాగలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అనం తరం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా శివారెడ్డి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలిపారు. ఉద్యోగుల కు రావలసిన అన్నీ బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వైసీపీవి ఉత్తర కుమారుని ప్రగల్భాలు:బీజేపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తర కుమారుని ప్రగల్భాలు ఆపి ప్రొద్దుటూరును అభివృద్ధి చేసి చూపాలని బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు నరసింహా ప్రకాష్, రాజుపాళెం మండల నాయకులు గాజుల రామసుబ్బయ్యలు పేర్కొన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నరసింహ ప్రకాష్, గాజుల రామసుబ్బయ్యలు మాట్లాడుతూ ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఛోటా నాయకులు భారతీయ జనతాపార్టీ పట్ల, మా నాయకుడు గొర్రె శ్రీనివాసులును విమర్శించే స్థాయి లేదన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో బీజేపీకి 10వేల ఓట్లు రావని మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఒకరిని విమర్శించే ముందు తాము ఎలాంటి వాళ్లమో తెలుసుకొని విమర్శించాలన్నారు. ప్రొద్దుటూరులో అభివృద్ధిని పక్కనపెట్టి మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్, ఇసుకమాఫియా, ల్యాండ్ మాఫియాను పెంచి పోషిస్తున్నది ఎవరో ప్రొద్దుటూరు ప్రజలకు తెలుసు అన్నారు. ఇప్పటికయినా దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని వైసీపీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, కందనూరు వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రొద్దుటూరును అగ్రగామిగా నిలబెడతాం:ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతాం అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి విడతగా మంజూరైన రూ.65కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ గావించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరైన అభివృద్ధి పనులను గత కొన్ని వారాలుగా చేపడ్తున్నామని తెలిపారు. కూరగాయల మార్కెట్టు, ఆర్టీసి బస్టాండు ఆధునీకరణ, రామేశ్వరం ఆర్టీపీపీ హైలెవెల్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో రూ.65కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నా రు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యాన ప్రొద్దుటూ రులో వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి రూ.165కోట్లతో ఇక్కడ చదివే విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించాలన్న ఆశయంతో మొదటి విడతగా రూ.65కోట్లు మంజూరు చేశారన్నారు. విద్యార్థులకు 3అంతస్థుల తరగతి గదులతో పాటు, బాయిస్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్, లైబ్రరి, ల్యాబ్ తదితర సౌకర్యాలతో పాటు ఇంటర్నల్ రోడ్లు ఏర్పటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తి అయిన అనంతరం మిగిలిన రూ.100కోట్లతో మళ్లి రెండవ విడత ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, జింకా విజయలక్ష్మి, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, ఇర్ఫాన్‌బాష, కమాల్‌బాష, దేవిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

డా.అంబవరం ప్రభాకర్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డిని మాజీ సర్పంచ్ బిజివేముల మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం కడపలోని జిల్లా సమగ్ర శిక్ష పథక కార్యాలయంలో డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డిని బ్రహ్మంగారి మఠం మండల వైసీపీ నాయకుడు, డిరసవంచ మాజీ సర్పంచ్ బిజివేముల మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపరు. అనంతరం శాలువాతో సన్మానించి, శ్రీ వెంకటేశ్వర స్వామి డైరీని అందించారు. అనంతరం పీఓతో పెద్దిరాజుపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన నాడు-నేడు పనులు మరియు చేపట్టాల్సిన పనులపై చర్చించారు.

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి ఎన్టీ రామారావు అని రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట లో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నటరత్న నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరించి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులందరికీ బ్రెడ్లు, పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల క్లస్టర్ ఇన్‌చార్జి స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ, మండల టీడీపీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, టీడీపీ ఉపాధ్యక్షుడు మౌలాలి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి డా.జిలానీ, డా.కృష్ణ, మామిళ్ల ఈశ్వరయ్య, బిసి నాయకుడు చింతగింజల సుబ్ర మణ్యం, నామాల వెంకటసుబ్బయ్య, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి వీరాంజనేయులు రెడ్డి, ఆలూరు వెంకటసుబ్బయ్య, సాధు శ్రీనివాసులు, ఎంపీ కృష్ణమూర్తి, మండల కార్యదర్శి చౌడయ్య, మండల రైతు అధ్యక్షుడు చామా వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి పిసి సుబ్బారెడ్డి, మోదగల హరి, యూనిట్‌క్లస్టర్ ఇన్‌చార్జి ఉన్నం కిరణ్‌కుమార్, షరీఫ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మస్తాన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివశంకర్, లాయర్ రామదాసు, మోదగల రామయ్య, బీసీ సెల్ నాయకుడు టి.అయ్యవారయ్య, బూస్టు శీను, సురేష్, మామిళ్ల కృష్ణయ్య, పాల్గొన్నారు.

బిజెపి ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందాం

విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం: సిపిఐ, ఏఐటీయూసీ కడప జిల్లా కమిటీలు పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడుకునేందుకు సిపిఐ, ఏఐటీయూసీ ఉద్యమ కార్యచరణ సంబంధించిన వాల్ పోస్టర్లను సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడుదల చేయడం ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి, మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం గతంలో 32 మంది ప్రజల బలిదానాలతో 26 వేలమంది రైతుల త్యాగాలతో, 67 మంది శాసనసభ్యులు, 7 గురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో 'ఆంధ్రుల హక్కు- విశాఖ ఉక్కు' సాధించబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా, సొంత గనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా నడుస్తున్నాయి అన్నారు. నేడు 35 వేలమంది పర్మినెంటు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యక్షంగా, లక్షమందికి పరోక్షంగా ఉపాధి చూపిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 వేల కోట్లు పన్నులు, ఇతర డివిడెండ్ల రూపంలో సమకూర్చింది. కేవలం 5 వేల కోట్ల కేంద్ర మూలధనంతో ఇంత స్థాయికి ఎదిగిన పరిశ్రమను, రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఫ్యాక్టరీని ప్రత్యేకించి విశాఖను అభివృద్ధిపథంలో నిలిపిన సంస్థను కేంద్ర బి.జె.పి. సర్కార్ ప్రైవేటీకరిస్తానని తెగేసి చెపుతున్నది. 2021 జనవరి 27న ప్రైవేటీకరణకు పావులు కదుపుతూ ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ, తెలుగు ప్రజల భావోద్వేగాలతో, బలిదానాలతో నిర్మితమైన ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మన్నికైన, నాణ్యమైన ఫ్యాక్టరీని ప్రభుత్వరంగంలోనే నిలబెట్టుకోవటానికి రెండు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ కార్మికులు, నిర్వాసితులు, రాష్ట్రంలోని అన్ని తరగతులు, విభాగాలు ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నారు. అయినా సిగ్గు, ఎగ్గులేని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయాన్ని తలపెట్టి ప్రజల ఆందోళనలను, నిరసనలను పెడచెవిన పెడుతుందన్నారు. ఈ దుర్మార్గమైన ఏకపక్ష నియంతృత్వ పోకడకు, కార్పొరేటు కంపెనీలైన పోస్కో, ఆదాని, అంబానీలకు లాభాలు చేకూర్చటానికి ప్రజల ఆస్తులను తెగనమ్మే చర్యకు చరమగీతం పాడటానికి 2023 జనవరి 27న విశాఖలో లక్షమందితో "కార్మిక మహాగర్జన జరుగుతున్నది.

ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బి.జె.పి. ప్రభుత్వంపై రణభేరి మోగించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో జనవరి 23, 24 తేదీలలో అన్ని రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో సామూహిక దీక్షలు, కొనసాగించాలని,25న జిల్లా కలెక్టరు ఆఫీసుల ఎదుట నిరసన కార్మికులు, ఇతర ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ కండ్లు తెరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కడప నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ, ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి బాధుల్లా, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్ భాషా, సిపిఐ నగర నాయకులు భాగ్యలక్ష్మి,మునెయ్య, ఏఐటీయూసీ కడప నగర నాయకులు నాగిరెడ్డి, మేరీ కామాక్షమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పునాదులకే పరిమితమైన జగనన్న ప్రక్క గృహాలు :సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సీపీఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న పక్కా గృహాలను పరిశీలించారు. ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగం గా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జగనన్న గృహాలు మూడు సంవత్స రాలు కాలం గడుస్తున్న పునాదులకే పరిమితం అవడం చాలా దుర్మార్గమని కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటు వంటి లక్ష 80 వేలతోనే జగనన్న ఇల్లు పూర్తిచేయా లని ఆలోచనలో ఉన్నట్టు కనపడుతుందన్నారు. ఇప్పటికే 90 శాతం జగనన్న గృహాలు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నప్పటికీ ప్రత్యక్ష పరిస్థితులు అలా లేవని 90 శాతం ఇంకా పునాది రాలే ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్ర మంలో ఏరియా కార్యదర్శి జకరయ్య పట్టణ కార్యదర్శి పి. బాలు జిల్లా సమితి సభ్యులు వెంకట రమణ కార్యవర్గ సభ్యులు పెంచలయ్య ఆర్ శీను సంజీవ్ ఇమ్మానుయేల్ సుబ్రమణ్యం కే బాబు నాగసుబ్బయ్య ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్య దర్శి లక్ష్మణ్, పాలకొండ, జానయ్య, బొడ్డు రవి, మూర లక్ష్మమ్మ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కాశినాయన : ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం నరసాపురం వైద్యాధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో గొంటువారిపల్లి సచివాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 56మందికి వైద్యసేవలు అందించి మందులు ఇవ్వడం జరిగింది. 5మందిగర్భిణీ స్త్రీలు, 4రు బాలింతలు 2రు చిన్న పిల్లలకు పరీక్ష చేసి రక్త హీనత వున్నవారికి మందులు ఇచ్చారు. ఈ కాన్సెప్ట్ లో 14రకాల పరీక్ష లు, 67రకాల మందులు అందుబాటులో ఉన్నాయని సిహెచ్ఓ లక్ష్మి ప్రసన్న, సచివాలయం ఏయన్ యమ్స్ స్రవంతి, పద్మ తెలిపారు. మీ గ్రామములో 104వాహనం నెలకు రెండు సార్లు వస్తుందని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీర్ఘ కాలికవ్యాధులు, ఆరోగ్యశ్రీ చికిత్స పొందిన వారి వివరాలు నమోదు చేసుకో వాలని డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమం మండల ఆరోగ్యవిస్తరణ అధికారి సుబ్బ రాయుడు, ఆరోగ్య పర్యవేక్షకులు బాలయ్య, అబ్సర్వర్ చంద్రశేఖర్, సచివాలయం ఏయన్‌యమ్స్ స్రవంతి, 2న్డ్ ఏయన్‌యమ్ పద్మ, 104సిబ్బంది పద్మ, రవి, ఆశా కార్యకర్త మేరీ పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు స్వరాజ్య నగర్‌లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నియోజిక వర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వరాజ్య నగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సంధర్భంగా ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రొద్దుటూరులో రాక్షస పాలన సాగుతుందని, అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రజలపై అనేక పన్నుల భారం మోపుతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. ప్రజలకు చెత్తపన్ను విధించడం, కరెంట్ బిల్లు పెంచారని, పెన్షన్లు తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో టీడీపీకి బ్రహ్మరథం పడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, 8వవార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టిడిపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ వివిఎస్ అమీర్ బాబు, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి ఎస్ గోవర్ధన్ రెడ్డి, బి.హరిప్రసాద్, తెలుగు రైతు నాయకుడు లక్ష్మిరెడ్డిలు మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని దశ దిశల వ్యాప్తి చేసి మారుమూల గ్రామాల్లో సైతం రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న ఎన్‌టి రామారావు అన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన లేజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొని రక్తదాన శిబిరాన్ని నాయకులు ప్రారంభించారు. తదుపరి బుర్రి రెడ్యేయ్య ఆద్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. తదనంతరము ప్రేమాలయము నందు నిరాశ్రీయులకు టిడిపి ఇన్చార్జ్ వి.యస్.అమీర్‌బాబు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 49 డివిజన్ కార్పోరేటర్ జి.ఉమాదేవి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యధర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, మేకల వేంకటేష్ యాదవ్, అదికార ప్రతినిది అమ్మురి బాలదాసు, సుధాకర్ యాదవ్, షేక్ జిలాని భాష నక్కల శివరామ్, రాష్ట్రనాయకులు యాటగిరి రాంప్రసాద్, సి.యస్.నాసర్ ఆలీ, జింక శ్రీనివాసులు, వరప్రసాద్, టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పేనుబాల ప్రేమ్ కుమార్, కొండా సుబ్బయ్య, లింగాల శివశంకర్ రెడ్డి, గంగాధర యాదవ్, ఓబులేసు, కోండెటి జనార్దన్ రెడ్డి, సంధా నరేంద్ర కుమార్, మమ్మద్ ఆలీ,

వరదా కీరణ్ యాదవ్, మురికినాటి రామంజనే యులు, బండి జయశేఖర్, ఖాజాపీర్, తెలుగు మహిళ నాయకురాలు మురికినాటి సునీతా, పెయ్యల ప్రణవతి, టిడిపి నగర నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పొన్నోలు మనోహర్ రెడ్డి తమ్ముడు, చెముమియా పేట మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జి), పొన్నోలు సుమిత్రారెడ్డిలు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగుజాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఆ మహనీయుని లోటు తీర్చలేనిదన్నారు. ముఖ్యంగా పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం, వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్అని కొనియాడారు.

పెద్దదర్గా పీఠాధిపతికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ పెద్ద దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ బుధవారం కడప ద్వారకానగర్‌లోని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి నివాసంకు చేరుకున్నారు. పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిపుల్ల హుస్సేన్ ని టిడిపి నాయకులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డితో పాటు మాజీ నగర అధ్యక్షులు జిలాని భాష, జమీల్ మొబైల్స్ అధినేత జమీల్, సుబ్బారెడ్డి, ఎంపీ సురేష్, రాజశేఖర్, సుబ్బరాయుడులు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

ఎన్టీఆర్ ఆశయసాధనకు కృషి చేద్దాం: దేవగుడి భూపేష్

అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలిన ప్రభుత్వం
ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి- ముద్దనూరులో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుంట్ల, ఆర్టీపీపీ, ముద్దనూరు తదితర ప్రాంతాల్లో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముద్దనూరులో జరిగిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో టీడీపీ ఆవిర్భవించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని గాలికి వదిలేసిన నేపథ్యంలో జరుగనున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఎర్రగుంట్ల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన అనంతరం ఆ పార్టీ శ్రేణులు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే ఇక్కడి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు వివి రెడ్డి నగర్‌లోని ఫౌంటెన్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమర్‌రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాగా ముద్దనూరు రక్తదాన శిబిరంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్, దేవగుడి కుటుంబ అభిమానులు రక్తదానం చేసేందుకు ఉత్సాహం చూపారు. మొత్తంగా నియోజకవర్గంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారని చెప్పవచ్చు. ఆయా ప్రాంతా లలో జరిగిన కార్యక్రమా లలో శాసనమండలి సభ్యు లు దేవగుడి శివనాథరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబా పురం రమణారెడ్డి, ఎర్రగుంట్ల మండల పార్టీ బాధ్యుడు మాలేపాడు మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సన్నపురెడ్డి సంజీవరెడ్డితో పాటు పొన్నా శివశంకర్‌రావు, రాంప్రసాద్, కుమార్ రాజు, భూమిరెడ్డి శీను, కృష్ణయ్య, పొన్నా చంద్ర, కుండా శీను, రాజశేఖర్, సుబ్రమణ్యం, శీను, ట్రేడ్ యూనియన్ నాయకులు రమణయ్య, బియ్యం బాష, నాగభూషణ్‌రెడ్డి, జువారి రామకృష్ణ, కటిక బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్‌కు ఆధార్‌తో అనుసంధానం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-సిద్దవటం : ఓటర్‌కు ఆధార్‌తో అనుసంధానం వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు రెవిన్యూ అధికారులకు సూచించారు. సిద్దవటంలోని రైతు చెన్నారెడ్డి నిర్మించిన పట్టుపురుగుల పరిశ్రమను, మల్బరీ పంటను బుధవారం జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పంట సాగు చేసిన రైతు చెన్నారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టు పరిశ్ర మ స్థాపించడానికి గల కారణాలు, ఎవరు ప్రోత్సహించారు. పట్టుపరిశ్రమ వల్ల కలిగే కష్ట, నష్టాలు, పట్టుపరిశ్రమ వల్ల కలిగే ప్రయోజనాలు, ఎంత ఖర్చు పెట్టినారు. ఎంత ఆధాయం వస్తుం ది. పట్టుపరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల ఏవైనా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పట్టుపరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సిద్దవటంకు చెందిన రైతు చెన్నారెడ్డి మూడు ఎకరాల్లో మల్బరీ పంట, పట్టు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి రూ.5.50 లక్షలు అంచనా తయారు చేయడం జరిగిందన్నారు. 75 శాతం సబ్సిడీకి గాను ప్రభుత్వం 4 లక్షల16 వేల 250 రూపాయలు మంజూరు చేసిందన్నారు. సబ్సిడీ పోను మిగతాది రైతు పెట్టుబడి పెట్టుకోవడం జరిగిం దన్నారు. అనంతరం మండలంలోని వంతాటిపల్లి సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి హౌసింగ్, రెవిన్యూ సేవలను పరిశీలించారు. భూ హక్కు పత్రాలు 22 బ్యాలెన్స్ ఎందుకు ఉన్నాయని తహసీల్దార్ శంకర్రావును అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి ఎ. నాగేశ్వరరావు, పట్టు పరిశ్రమలశాఖ అసిస్టెంటు అధికారి నాగేశ్వర్ రెడ్డి, ఎస్ఓ రామశివదీక్షత్, తహసీల్దారు శంకర్రావు, ఇంచార్జి ఎంపీడీఓ పులిరామ్ సింగ్, మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి, ఉపాధి ఏపీఓ శివశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలంలోని ధర్మాపురం గ్రామం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ములె సుధీర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. బుధవారం జమ్మలమడుగు మండలంలోని ఉప్పాలపాడు గ్రామంలోని డ్రైవర్ కుటుంబానికి 5 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం జమ్మలమడుగు మండలంలోని గోరిగెనురు, ధర్మాపురం మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున చెక్కును అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ జరిగిన రోడ్డు ప్రమాదాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ముగ్గురు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం, అభినందిచదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, పట్టణ సిఐ సదాశివయ్య, ఎస్సై సుబ్బారావు, పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గంలో బుధవారం టీడీపీ శ్రేణులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు ఆ పార్టీ శ్రేణులు ఘన నివాళు అర్పించారు. ఎన్‌టిఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను వక్తలు కొనియాడారు.

వేంపల్లెలో: వేంపల్లెలోని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి స్వగృహంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టి రామారావుకు తులసి రెడ్డి, అలివేలమ్మ దంపతులు నివాళులు అర్పించారు. ఎన్‌టి రామారావు 27వ వర్దంతిని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేశారు. కార్యక్రమంలో తులసిరెడ్డితో పాటు ఆయన సతీమణి అలివేలమ్మ, కుమార్తె మాధురి రెడ్డి పాల్గున్నారు.

టీడీపీ కార్యాలయంలో: వేంపల్లెలోని విశ్వనాథ్‌రెడ్డి మిషన్‌లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం టీడీపీ వ్యవస్థాపకు లు, ఉమ్మడి మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టి రామారావు 27వ వర్దంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఘన కీర్తి సాధించిన తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అన్నారు. కార్యక్రమంలో ఎండి షబ్బీర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బోరెడ్డి జగన్నాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేంపల్లి సుబ్బారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, రామ గంగిరెడ్డి, నల్లగారి కృష్ణారెడ్డి, తిప్పారెడ్డి మోహన్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్లు ఎద్దులకొండ్రాయుడు, వెంకటస్వామి, పెర్నపాడు అంకిరెడ్డి, పూల బక్షు, పివి రమణ మైనార్టీ అధ్యక్షుడు తెలంగాణ వలి, ఐటీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి గోటూరు నాగభూషణం రామ సుబ్బారెడ్డి, మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ఇలియాస్, మాబు షరీఫ్ యాసిన్ తదితర తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు



వేములలో: వేములలో బుధవారం టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు మండల కన్వీనరు చిట్టిబోయిన బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను నాయకులు కొనియా డారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి, కార్యక్రమంలో కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు తుగూట్ల రాఘవ రెడ్డి, పెర్నపాడు చిన్న అంకిరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి, ఓబుళరెడ్డి యాదవ్, మాజీ మండలాధ్యక్షుడు వద్దారపు ఓబయ్య, వేముల క్లస్టర్ ఇంచార్జి కూనపురి శివరాం, మండల తెలుగు యువత అధ్యక్షులు ఆసం విశ్వేశ్వర రెడ్డి, హనుమం తురెడ్డి, కొత్తపల్లి రమణారెడ్డి,చాగలేరు క్లస్టర్ ఇంచార్జి గంగాధర్ రెడ్డి, నారేపల్లె రమణారెడ్డి, నల్లచెరువు పల్లె యేసు (రామన్న), పల్లె సత్యమారెడ్డి, గొల్లలగూడూరు రవి, భాస్కర్ రెడ్డి, కొండ్రెడ్డిపల్లి భాస్కర్ రెడ్డి, గొందిపల్లె మైసూరా రెడ్డి, దుగ్గన్నగారి పల్లె నాగభూషణంరెడ్డి, రాచకుంటపల్లె ఓబులేసు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



వృత్తి నైపుణ్యం పెంచుకుని మెరుగైన సేవలందించండి

విశాలాంధ్ర-కడప క్రైం : విధుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు ఏ.ఆర్ పోలీసు సిబ్బందికి సూచించారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించే మొబలైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఆయన బుధవారం స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు మాట్లాడుతూ పోలీసులు చేసే ప్రతీ పనిలోనూ ఎంతో నేర్పరితనం, సమయస్ఫూర్తి, నైపుణ్యంతో కూడుకుని ఉంటాయన్నారు. ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం ఆనవాయితీగా వస్తోందన్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలిచ్చే విధంగా సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్ , పి.ఎస్.ఒలు, డ్రైవర్స్ తదితర సిబ్బంది బాగా మెరుగుపరుచుకోవాలన్నారు. ఫైరింగ్, డ్రిల్, కవాతు, మాబ్ కంట్రోల్, ప్రముఖుల బందోబస్తు, తదితర

విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా తర్ఫీదునిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి బి.రమణయ్య, ఆర్.ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐలు, ఏ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఇండ్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

లేఅవుట్ కాలనీలలో మౌళిక వసతులను కల్పించాలి: సిపిఐ పోరుబాటలో జిల్లా, నగర కార్యదర్శులు చంద్ర, వెంకటశివ

విశాలాంధ్ర-కడప రూరల్ : పేదల సొంతింటి నిర్మాణం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువై లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర, నగర కార్యదర్శి యన్. వెంకటశివ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్త సిపిఐ పోరుబాటలో భాగంగా కడప మామిళ్లపల్లె జగనన్న లేఅవుట్ కాలనీలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వద్ద నుండి సంతకాల సేకరించారు. ఈ సందర్భంగా చంద్ర, వెంకటశివ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు అమాంతంగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుత ధరల కనుగుణంగా జగనన్న ఇళ్లకు కనీసం 5 లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీలలో అసౌకర్యాల నడుమ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. త్రాగడానికి నీళ్లు అటుంచితే ఇంటి నిర్మాణానికి సైతం నీళ్లను కొనుక్కునే దుస్థితి నేటికి ఉండటం దారణమన్నారు. మంచినీటి ట్యాంకులు ఉత్సవ విగ్రహాల్లా ఉన్నాయని విమర్శించారు. జగనన్న కాలనీలలో నీటి సమస్యను తీర్చాలని కార్పొరేషన్ కార్యాలయం వద్ద నాలుగు నెలల కిందట లబ్ధిదారులతో సిపిఐ ధర్నా చేపట్టి కమిషనర్ కు విన్నవించినా పైప్ లైన్ కనెక్షన్ ఇచ్చి ట్యాంకులకు నీళ్లు నింపకపోవడం దారుణమన్నారు. పనులు చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా, అంతిమంగా లబ్ధిదారులు ఒక్కో ట్రాక్టర్ ట్యాంకరుకు 700 రూపాయలు చెల్లించి నీళ్ల కొనుక్కునే దుస్థితికి తీసుకురావడం సిగ్గుచేట న్నారు. రింగ్ రోడ్డు నుండి మామిళ్ళపల్లె లేఔట్ వరకు దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ వరకు ప్రధాన రహదారి గుంతల మయంగా, గులక రాళ్ళు తేలి అధ్వాన్నంగా ఉందని తక్షణం తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇసుక ఉచిత మంటూనే బిల్డింగ్ చివరి బిల్లులో దాదాపు నాలుగు వేల వరకు ఇసుక కోసం కట్ చేస్తుండటం దారుణమన్నారు. మామిళ్ళ పల్లె లేఅవుట్ లో విద్యుత్ లైన్లు అస్తవ్యస్తంగా ఏర్పాటు చేయడం వల్ల ఇంటి నిర్మాణం చేపడుతున్న ఓ బేల్దారి విద్యుత్ షాక్ తో మరణించడం దురదృష్టకరమన్నారు. బయటి మార్కెట్లో కిలో స్టీల్ 64 రూపాయలు ఉండగా కేజీ 74 రూపాయలు చొప్పున బిల్లులో కట్ చేస్తుండటం దారుణమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన దాదాపు 18 రకాల మౌలిక వసతులను వెంటనే చేపట్టాలన్నారు. సొంతింటి నిర్మాణ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట ప్రారంభించిం దన్నారు. ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ముట్టడి, ఫిబ్రవరి 22న చలో విజయవాడ కార్యక్రమాల్లో లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు కేసి బాదుల్లా, యు మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, నారాయణ, రాముడు, నాగరాజు, లబ్ధిదారులు మధు, షబానా రంగడు, వెంకటేష్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-వల్లూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఐఓ డాక్టర్ మల్లేశ్వరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిహెచ్ మునిరెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం నందు కాన్పుల గది, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన వార్డ్ కర్టెన్స్ మంచాలపై దుప్పట్లు, దిండు కవర్లు రోజువారీగా మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న లక్ష్మి , సిహెచ్ఓ వేణుగోపాల్, హెల్త్ సూపర్వైజర్ శివరామిరెడ్డి, హెచ్ఎస్ మమత, నిర్మల, అనిత, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు జన్మదినాన్ని ఇందిరానగర్ పద్మావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 26వ తేదీ నుంచి పాదయాత్రలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర నాయకుడు మల్లం విజయభాస్కర్, పిసిసి డెలిగేట్ తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి సూర్యుడు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్ పాల్గొన్నారు.

నేడు దొమ్మరనంద్యాలలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర -మైలవరం : మండల పరిధిలోని దొమ్మర నంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం ఉదయం జమ్మలమడుగు శాసనసభ్యులు డా. మూలే సుధీర్ రెడ్డి మరియు మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చేరెడ్డి చెన్నకేశవ రెడ్డిలు పాల్గొంటారనివైకాపా మండల కన్వీనర్ దన్నవాడ మహేశ్వర్ రెడ్డి బుధవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే ఎమ్మెల్యే, ఎంపిపి దృష్టికి తెస్తే పరిష్కారం అవుతాయని అన్నారు. మండలంలోని వైకాపా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలనీ కోరారు.

ఘనంగా రామారావు 28వ వర్ధంతి

విశాలాంధ్ర - మైదుకూరు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు, తెలుగింట ఆరాధ్య దైవం అన్న నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా, మన మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దాసరి బాబు అధ్యక్షతన ఎన్ టి ఆర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళి అర్పించి ఎన్ టి ఆర్ అమర్ రహే నినాదాలతో నివాళి అర్పించిన ధనపాల జగన్, అన్నవరం సుధాకర్ రెడ్డి, మేకల బాబు,యాపారాల లక్ష్మీ నారాయణ, పాల మాబు, పాశం మారుతి, కుర్రా రాధా, ధనపాల రవి, మాధం రమణ, మాచనురు సుబ్బారాయుడు, గాలి వెంకట సుబ్బయ్య,పాశం సుధాకర్, జండాలు మాబు, రాకెట్ రఫీ, ప్రభాకర్,ప్రసాద్, నాగ ప్రసాద్, జయభరత్ రెడ్డి, మేకల సుదర్శన్,బండి అమర్, గంగారపు చంద్ర,నాదెండ్ల పీరా,ఓబయ్య, పసల సుందరం, నారపురెడ్డి, షరీఫ్, వెంకట్ రెడ్డి,నాగేష్, గంగాధర్ మరియు నాయకులు, నందమూరి అభిమానులు మరియు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి ఇంటికి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లె సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యమ్రం చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి దోహదపడే విధంగా చేయాలని ప్రభుత్వం నవరత్నాలు అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మీ, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎర్రసాని మోహన్‌రెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, కొండారెడ్డి, కోఆప్షన్ మెంబర్ వారీష్, పి.రఘురామిరెడ్డి, సొంటం నారాయణరెడ్డి, మైనార్టీ కన్వీనర్ అన్వర్, అబ్దుల్‌రబ్, సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, కార్యకర్తలు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ పిలుపునిచ్చింది. పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లి గ్రామంలో టీడీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌టిఎస్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం నెలకొం దన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ కేలండరు విడుదల చేస్తానని, దీని వల్ల ఉద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పిన జగన్‌రెడ్డి ఇంత వరకు జాబ్ కేలండరు జాడలేకుండా పోయిందన్నారు. ఎంతో మంది నిరుద్యోగులు బతుకుదెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఎదురైందన్నారు. టీడీపీ హయాంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎప్పు డు కనిపించలేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ సర్కారు ను గద్దె దింపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోవు శాసన మండలి ఎన్నికలల్లో వైసీపీ తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

ఆర్‌టిఎస్ శిక్షణా శిబిరం ప్రారంభం: చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె గ్రామంలో బుధవారం టీడీపీ అధిస్టానం ఆదేశాల మేరకు బుధవారం ఆర్‌టిఎస్ శిక్షణా శిబిరాన్ని ఎమ్మెల్సీ బీటెక్ రవి ప్రారంభించారు. పులివెందుల నియోజకవర్గ టిడిపి నాయకులు,, కార్యకర్తలకు సంబంధించి భవిష్యత్తులో టిడిపి బలోపేతానికి కార్యకర్తలు చేయాల్సిన పనులు, అనుబంధ విభాగాలు చేయాల్సినటువంటి పనులు, సోషల్ మీడియా ప్రాముఖ్యత, భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో చేయాల్సినటువంటి వ్యూహాలు తదితర అంశాలను బీటెక్ రవి వివరించారు. ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపునకు అహర్నిశలు కష్టపడి పని చేయాలన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తలకు పార్టీ సముచితస్థానం కల్పిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చక్రాయపేట టిడిపి పార్టీ మండల ఇంచార్జ్ తాళ్లపల్లి మహేశ్వర రెడ్డి, ఆఫీస్ ట్రైనర్లు పరమేశ్వర్ రెడ్డి, ఐటీడీపి నరసింహ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్డుదారులకు శుభవార్త

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత కొన్నేళ్లుగా రేషన్‌కార్డులకు సంబంధించి మార్పులు, చేర్పులకు అవకాశం లేకపోయిన నేపథ్యంలో అనేక ఇబ్బందులు ఎదురై పలు కార్డులు తొలగింపుకు గురికావడంతో పాటు సంక్షేమ పథకాలు రద్దు అయిన ఘటనలు ఎన్నో చూశాం. కార్డుదారులకు కుటుంబంలోని ఓ వ్యక్తికి ఉద్యోగం వచ్చిందనో, ట్యాక్స్ చెల్లిస్తున్నారనో, కారు, వ్యక్తిగత ఆస్తి ఎక్కువ ఉందనో వంటి కారణాల వలన రేషన్‌కార్డులోని మిగతా కుటుంబ సభ్యులకు పథకాలు అందకుండా పోతున్నాయి. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం నవశకం డేటా ద్వారా మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించేందుకు నిర్ణయం తీసుకోవ డం జరిగింది. పెళ్లయిన జంటలను, తమ పేరుమీద ఎక్కువ ఆస్తి ఉన్న వారిని ప్రత్యేక కుటుంబాలుగా వర్గీకరించే అవకాశం ఈ నవశకం ద్వారా లభించనుంది. ఫలితంగా కార్డుదారుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

శశిధర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - కమలాపురం : తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో మృతి చెందిన కమలాపురం వైసిపి నాయకుడు సుధా శశిధర్ రెడ్డి అంత్యక్రియలు స్వగ్రామమైన మండల పరిధిలోని బయన పల్లె గ్రామంలో బంధువుల అర్థనాదాలతో కన్నీటి వీడ్కోలు మధ్య నిర్వహించారు. శశిధర్ రెడ్డి పార్తివదేహాన్ని కడసారి చూపు కోసం నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆత్మబంధువులు ఘనంగా నివాళులర్పించారు. కమలాపురం శాసనసభ్యులు పి. రవిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అతనితోపాటు తనయుడు చింతకొమ్మ దిన్నె జడ్పీటీసి నరేన్ రామాంజుల రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యత రెడ్డి. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి సోదరుడు వీరారెడ్డి లు హాజరై నివాళులు అర్పించారు. నాయకులు. తదుపరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని శశిధర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తించు కుంటామని నాయకులు మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎంవి సుబ్బారెడ్డి రాష్ట్ర అగ్రికల్చర్ సభ్యుడు ప్రసాద్ రెడ్డి నగర వైస్ చైర్మన్ మారు జోళ్ల శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి జడ్పీటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి ఉపఎంపీపీ చెన్నకేశవరెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు గంగవరం రామసుబ్బారెడ్డి సర్పంచ్ నాగేంద్ర వార్డ్ కౌన్సిలర్ సవ్యా సంధ్యారాణి రాజోలు నిఖిల్ రెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాయోగి వేమన: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వేమన మహాయోగి, గొప్ప సంఘసంస్కర్త, మహాకవి, విశ్వకవి అని డాక్టరు ఎన్ తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లెలో బుధవారం మహాకవి వేమ న 372వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ వేమన సూక్తులు సార్వ- -కాలీయం, సార్వ ప్రాంతీయం, సార్వజనీ నం అన్నారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో మత, కుల రాజకీయాలు ఎక్కువవు తున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేమన సూక్తులు, ప్రజనాలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులను కాక్టర్. సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న బద్రి, బుల బాగ వెంకటేశ, తదితరులు రాఘవయ్య, శివయ్య, రామయ్య, పాల్గొన్నారు.

నిత్యానందరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రిమ్స్ సమీపంలో ఉన్న కడప నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి సంక్రాంతి పండుగ విందు ఇచ్చిన సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, నిత్యానంద రెడ్డిను ఘనంగా సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిలుస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ కొత్త సంవత్సరంలో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించా లని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక కడప ఇంచార్జ్ జమీర్ ముస్లిం ఐక్యవేదిక నాయకులు ఫైరోజ్ ఖాజా ఖియం రబ్బానీ సలహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

'ఉమ' క్యాలెండర్ 2023ను ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : యునైటెడ్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఉమ) అఫ్ ఆంధ్రప్రదేశ్ క్యాలెండర్ 2023ను కడప నగరంలోని సంఘం ఫంక్షన్ హాల్‌లో 18.1. 2023 బుధవారం అల్లూరి సీతారామ రాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. జమాల్ బాష ఆవిష్కరించారు. "ఉమ" రాష్ట్ర అధ్యక్షుడు నాయబ్ షంషుద్దిన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షంషుద్దిన్ మాట్లాడుతూ 2012 వ సంవత్సరం లో నవ్యాంధ్ర ప్రదేశ్ లోని మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, సమైక్యత లక్ష్యంగా "ఉమ" సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నామని అప్పటినుండి ప్రతి సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర శాఖ ప్రభుత్వ రంగం లో పని చేస్తున్నటువంటి ఉద్యోగులకు ఉపయోగ పడే విధంగా సాధారణ, ఐచ్ఛిక సెలవుల సమాచారంతో కూడిన క్యాలెండర్ 2023 ను "ఉమ" రాష్ట్ర కార్యవర్గం రూపొందించిన సందర్భం గా వారిని అభినందించారు. "ఉమ" రాష్ట్ర కార్యవర్గ క్యాలెండర్ కడపతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లాల బాధ్యులు ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరుగుతుందని షంషుద్దిన్ అన్నారు. అనంతరం "ఉమ" సంఘ సభ్యులు డా. జమాల్ బాషని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో "ఉమ" కడప జిల్లా అధ్యక్షులు బాషాఖాద్రి, ప్రధాన కార్యదర్శి మహబూబ్ ఖాన్, రాష్ట్ర కార్యదర్శి ఆరిఫుల్లా,ఇంతియాజ్, చాన్‌బాష, అబ్బాస్ అలి, గఫూర్, తాజుద్దీన్ పాల్గొన్నారు.

108లో ప్రసవం

విశాలాంధ్ర - కమలాపురం : ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామానికి చెందిన శ్రావణికి పురుటి నొప్పులు రావటం తో మంగళవారం అర్ధరాత్రి 1:45 కు 108 వాహనానికి (అంబులెన్సు) సమాచారం అందించడంతో హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకొని ఆరోగ్య కేంద్రానికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యం లో నొప్పులు ఎక్కువ కావటం తో 108 వాహనంలోనే ప్రసవం కమలాపురం స్థానిక పగేరు వంతెన సమీపంలో ఈఎంటీ దస్తగిరి డెలివరీ చేయటం జరిగింది. శ్రావణి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. ఈఎంటీ దస్తగిరి వారిని కమలాపురం లోని ప్రభుత్వ సీహెచ్‌సీ కేంద్రంలో అడ్మిషన్ చేసారు.శ్రావణి భర్త ప్రశాంత్ కుమార్ 108 సిబ్బంది ఈఎంటీ దస్తగిరికి, పైలట్ సునీల్ కు మరియు 108 సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

సమరయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠంలో సుందరయ్య భవణంలో సమరయాత్ర కరపత్రాన్ని జిల్లా సహాయ కార్యదర్శి ఎద్దు రాహుల్, మండల అధ్యక్ష కార్యదరుఎశలు రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విధ్యార్థి, యువజన సంఘాలు ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధనక సమితి ఆధ్వర్యంలో జరుగనున్న విహార యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సందీప్, కమిటీసభ్యుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ముత్తకూరు గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కలియతిరి గారు. గ్రామంలో మంజూరైన సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో వివిధ సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ నాందిపలికా రన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ఆర్థిక అసమానతలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాల గురించి తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయడంతో ఆశించిన ఫలితాలు దక్కాయన్నారు. భవిష్యత్ మరింత అభివృద్ధి చేపట్టేందుకు ముందుకు వెళ్తామని ఆయన స్పష్టంచేశారు.

వైసీపీ నాయకులు సిగ్గుపడాలి: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం అభివృద్ధి చెందిందని చెప్పుకోవడానికి వైసీపీ నాయకులకు సిగ్గుండాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలో గౌస్ నగర్‌లో కేసీ కాలువను చూసి ప్రజలు పడుతున్న బాధలను అడిగి తెలుసుకున్నారు. కేసీ కాలువ లో మురికి తీయకుండా ఏళ్లనుండి దోమలతో జ్వరాలు వచ్చి ఇబ్బంది పడుతున్నాం అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నగరం అభివృద్ధి చెందిందని ప్రగల్భాలు పలికే నాయకులకు సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని కేసీ కాలువను శుభ్రపరచాలని అన్నారు. కార్పొరేషన్ అధికారులు దీని పై స్పందిం చాలని, ప్రజలను ఇబ్బంది కలకుండా కేసి కాలువ ఆధునికరణ చేసి శుభ్రపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిలాని బాష,ఎంపి సురేష్, పాలంపల్లె సుబ్బారెడ్డి, జమీల్, మసాపేట శివ, సుబ్బారాయుడు, అఫ్జల్, అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా తారక రామారావు 27వ వర్ధంతి

విశాలాంధ్ర-కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపం లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా కమలాపురం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి నాయకులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల నాయకులు ఎన్టీఆర్‌బాషా, జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, జిల్లా ముస్లిమ్ మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ భాష, టీఎన్‌టీయుసీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి శీలం శెట్టి మల్లేష్, మండల రైతు నాయకుడు ప్రభాకర్ రెడ్డి, కాపు నాయకుడు దాది రామయ్య, మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి, మాజీ హాస్పిటల్ చైర్మన్ జంపాల నరసింహా రెడ్డి కార్యకర్తలు, అభిమానులు స్వర్గీయ నందమూరి తారకరామారావు నివాళులు అర్పించారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

విశాలాంధ్ర-కొండాపురం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ 27వ వర్ధంతి సంధర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని స్థాపిం చి అనతికాలంలోనే అధికారం చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన మహానీయుడు ఎన్టీఆర్ అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో గోరుశెట్టి బాబు, గిరీష్, నరసిం హారెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జమ్మలమడుగులో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం నందు పలువురు పాల్గొని రక్తదానం చేశారు.

పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్

విశాలాంధ్ర-చెన్నూరు : పేదల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లూరు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా చెన్నూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుసేన్, ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, ఖాజాహుసేన్, చెన్నయ్య, కల్లూరి ఓబుల్‌రెడ్డి, రాంప్రసాద్, జగదీశ్వర్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిద్దాం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లాలో 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 26న స్థానిక పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన అన్నమయ్య జిల్లాలో గత ఏడాది ఆగస్టు 15న మొదటిసారిగా నిర్వహించిన భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేశామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితరంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు కల్పించే వసతులు సక్రమంగా ఉండాలన్నారు.

స్థానికులకే భూములు ఇచ్చి న్యాయం చేయాలి:సిపిఐ



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డిపల్లి నందు నివసిస్తూ భూములను కాపాడుకుంటూ వస్తున్న దళితులకే మంజూరు చేసి దళితులకు న్యాయం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ బుధవారం ఓబులవారిపల్లి రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ బాలిరెడ్డిపల్లి దళితులు ఎస్సి మాల కులమునకు చెందిన 100 కుటుంబాల వారికి ఎక్కడ సెంటు భూమి లేదన్నారు. ఎర్రగుంటకోట పంచాయతీ సర్వేనెంబర్ 1155 లో దాదాపు 30 సంవత్సరాలుగా అ భూమిని కాపాడుకుంటూ వస్తున్నారన్నారు. సదరు భూమిని గతంలో పనిచేసిన తాసిల్దారు దొంగ ఆన్లైన్ చేసి పేద దళితుల కడుపుకొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఆన్లైన్లు రద్దుచేసి ఆ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేద దళితులకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు.అధికారులు నిర్లక్ష్యం చేస్తే తాహశీల్దారు కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు. డిహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి నరసింహులు,మండల కార్యవర్గ సభ్యులు పి.వెంకటరెడ్డి,తిరుపాలయ్య, రోజమ్మ తదితరులు రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ కు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

ఏపియన్‌జివో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రసాద్ యాదవ్ ఏకగ్రీవం



విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : విజయవాడలో జరిగిన రాష్ట్ర ఏపీ యన్‌జివో ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గా కామ్రేడ్ బండి శ్రీనివాసులుని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె. వి. శివారెడ్డిని కడప నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మూడోవసారి వై. ప్రసాద్ యాదవ్‌ని రాష్ట్ర కార్యవర్గాని ఏకగ్రీవంగా ఏనుకొన్నారు. వై. ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నాకు మరోమారు అవకాశం కలిపించిన రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు,కి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.వి.శివారెడ్డికి, జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులుకి జిల్లా కార్యదర్శి డి. రవికుమార్‌కి కడపజిల్లాలోని అన్ని తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులుకు ప్రతేయక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఉద్యోగులుకు రావలసిన డిమాండ్స్ పెండింగ్ డి ఏ లు జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ బిల్లు పెండింగ్ సిపిస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం తో చర్చించి సాధించు కొంటామని తెలియజేసారు.

క్రీడా స్ఫూర్తితో అధికారుల మధ్య క్రికెట్ పోటీ



విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి సంక్రాంతి పండుగ సందర్భంగా గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో బుధవారం మండలంలోని సచివాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది మధ్య పోటీ నిర్వహించారు. క్రికెట్ జెట్ల కెప్టెన్‌లు ఎస్సై రామకృష్ణ, ఎండిఓ రామచంద్ర వ్యవహరించారు. క్రీడాకారులను రాజంపేట నియోజకవర్గం వైకాపా నాయకుడు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి పరిచయం చేసుకొని క్రీడను టాస్ వేసి ప్రారంభించారు. సుండుపల్లి పోలీసులు వర్సెస్ మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది విజయం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, పోలీస్ సిబ్బంది క్రికెట్ పోటీల ఆర్గనైజర్లు తిరుపాల్ నాయక్,పీడి నాగార్జున , పలువురు క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహానికి 5 లక్షలు ఇస్తూ సిమెంటు కమ్మి ఉచితంగా ఇవ్వాలి:సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం రాజగుంట పంచాయతీ అశోక్ నగర్‌లో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క గృహానికి రూ.5 లక్షలు ఇస్తూ సిమెంటు. కమ్మి ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు జరిగే సీపీఐ పోరుబాటలో భాగంగా మంగళవారం జగనన్న లబ్దిదారులతో మాట్లాడడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదవారికి గృహాలు నిర్మిస్తామని చెప్పి తర్వాత మాట మార్చి నిర్మించుకోవాలని చెప్పటం సరైన పద్ధతి కాదన్నారు. ఒక్కొక్క గృహానికిరూ.1.80 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. ప్రస్తుత పరిస్థితులలో బేస్ మట్టం వరకే సరిపోతున్నాయి. కావున ప్రభుత్వం ఒక గృహానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో త్రాగునీరు, మురుగునీటిపారుదల, విద్యుత్ సౌకర్యం, రోడ్లు, చెత్త తరలింపు తదితర మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ సంపూర్ణ సరసమ్మ నరసమ్మ భారతి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మరపురాని మహనీయుడు ఎన్టీఆర్



విశాలాంధ్ర -రాజంపేట: తెలుగు ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేసుకొని సుస్థిర స్థానం పొందిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్ టి రామారావు అని టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని 6 మండలాల నాయకులు దాదాపు 150 మంది దివ్యాంగులను తీసుకొచ్చి వారికి తోడుగా దగ్గర ఉంటూ వస్త్రదానం చేసిన చమర్తి జగన్ రాజు మరియు నాయకులు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా రాజంపేట నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాల నుంచి తరలివచ్చిన భారిగా హాజరైన దివ్యాంగులకు తన కార్యాలయం నందు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు వస్త్ర దానం చేసి భవిష్యత్తులో అన్ని విధాల అండగా ఉంటారని భరోసా ఇచ్చిన జగన్ రాజు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తన కార్యాలయం దగ్గర నుంచి పాత బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల తో ఘన నివాళులర్పించారు. ఇదే ఎన్టీఆర్ స్ఫూర్తితో రామ రాజ్యమే లక్ష్యంగా నేటి చంద్రన్న అడుగులు వేస్తున్నారు. పెద్ద ఎత్తున ఎన్టీఆర్ అమరహే అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నిన్ననే ప్రారంభించిన శ్రీకృష్ణదేవరాయలు వారి విగ్రహానికి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముస్లిం యువతపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు : చిత్తూరు జిల్లా రొంపిచర్ల లో బ్యానర్లు చింపుకున్న కేసుల్లో అధికార పార్టీ వైసీపీ నాయకుల మాటలు విని రొంపిచర్ల పోలీసులు ముస్లిం యువతపై అక్రమంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి , పోలీసు స్టేషన్ లో తీవ్రంగా కొట్టి జడ్జిగారికి చెబితే చంపేస్తామని బెదిరించిన రొంపిచర్ల పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.బుధవారం పీలేరు సబ్ జైల్లో ఉన్న రొంపిచర్ల ముస్లిం యువతను పరామర్శించడానికి వెళ్ళిన సీపీఐ నాయకులకు జైలర్ అనుమతి ఇవ్వకపోవడంతో సబ్ జైల్ ముందు సీపీఐ నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ రొంపిచర్ల లో పోలుసులు చట్టాన్ని ఉల్లంఘించి , అధికార పార్టీ నేతలు చెప్పినట్లు విని యువకులపై తప్పుడు కేసులు బనాయించి వారిని అన్యాయంగా జైలుకు పంపడం సీపీఐ గా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు జైల్లో ఉన్న వారు పేద కుటుంబాలకు చెందిన వారని, ఎంసీఏ, వైవాక్లాసులకు కూడా దూరం అయ్యారు. చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నారని విద్యార్థులకు చదువును దూరం చేయడం దీనికి పోలీసులే బాధ్యత వహించాలన్నారు.చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాన్నీ అధికార పార్టీ చుట్టంగా మారుస్తున్నారని ఆయన ఆరోపించారు.పోలీసులు అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు.జైల్లో ఉన్న వారి కుటుంబాలకు సీపీఐ ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ,సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఏఐటీయూసీ కార్యదర్శి నరసింహులు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల జులుం పేదలపైనేనా? ధనికులకు వర్తించదా?

పేదలకో న్యాయం ధనుకులకో న్యాయమా? అక్రమ కట్టడాలపై కొరడా ఝులిపించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-నందలూరు :: రాజంపేట సబ్ కలెక్టరుగా నూతనంగా నియమితులైన అహ్మద్ ఖాన్ రాగానే నందలూరు మండలంపై కొరడా ఝులిపించడంపై ఆక్రమణదారుల గుండెల్లో గుబులు పుట్టినట్లు తెలుస్తోంది. బుధవారం సబ్ కలెక్టర్ అహ్మద్ ఖాన్ నందలూరు మండలానికి విచ్చేయడంతో పాటు చెరువులపై వెలుస్తున్న ఆక్రమణలపై ఉక్కు పాదం మోపడం జరిగింది. కడప-చెన్నై ప్రధాన రహదారి నందు వున్న నందలూరు కన్యకా చెరువుపై ఇటీవల వెలసిన ఆక్రమణ కట్టడాలను తొలగించాలని సంబంధిత అధికారులకు హుకుం జారీ చేయడంతో సబ్ కలెక్టర్ పర్యవేక్షణలోనే కొంత భాగాన్ని అధికారులు తొలగించడం జరిగింది. వివరాలలోకి వెళితే నందలూరు కన్యకా చెరువుపై జీవనం సాగిస్తున్న బెస్త వారు కుల వృత్తుల కోసమై చెరువు కట్టపై షెడ్డును నిర్మించుకోవడంతో అధికారులు వాటిని తొలగించారని, అదే చెరువు కట్టపై పెద్ద పెద్ద నిర్మాణాలే చేపట్టారని, ఇప్పటివరకు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాదితులు వాపోయారు. కేవలం మా కుల వృత్తులకోసం మేము నిర్మించుకోవడం జరిగిందని, అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోలేదని సబ్ కలెక్టరుకు వాపోయినా, తాహసీల్దారు కాళ్ళు పట్టుకొని వేడుకొన్నా అధికారులు కనికరించలేదని వారు ఆవేదన చెందారు. మేము నిరుపేదలమనే చులకన భావంతోనే మా కట్టడాలను తొలగించడం జరిగిందని, మానవతా సేవల పేరుతో కట్టడాలు నిర్మించి అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నా ఏ ఒక్క అధికారి కన్నెత్తి కూడా చూడలేదని ఆవేదన చెందారు. దీనితో పేదలకో న్యాయం, ధనికులకో న్యాయమా అని వారు ప్రశ్నిస్తున్నారు. చెయ్యేరు నుండి కన్యకా చెరువు వస్తున్న నాగిరెడ్డిపల్లెలోని ప్రధాన కాలువలపై కట్టడాలు నిర్మించి సొమ్ము చేసుకుంటున్నారని, దీనిపై నాగిరెడ్డిపల్లె సర్పంచ్ పలుమార్లు కలెక్టరుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ధనికులు ప్రధాన రహదారిలో అక్రమంగా నిర్మించుకొని సొమ్ము చేసుకుంటుంటే నిరుపేదలమైన మేము జీవనోపాధి కోసం నిర్మించుకుంటే తప్పేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. పేదలపై చూపిన బాధ్యతలు ధనికులపై కూడా చూపించి తమ ఉద్యోగ బాధ్యతలను చాటాలని బాధితులు కోరుతున్నారు. పేదలపైన ఝులుం చూపించిన సబ్ కలెక్టర్ అహ్మద్ ఖాన్ ధనికులు నిర్మించిన అక్రమ కట్టడాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లిలో నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశం మేరకు పార్టీ కార్యాలయంలో బీసీ సాధికార సమితి రాష్ట్ర పాలఏకరి కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు,మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప, ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణం లేని మహా నేత అని బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేద ప్రజల గుండెల్లో కారణజన్ముడుగా చిరస్థాయిగా నిలిచిన మహానేతగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి క్లస్టర్ ఇంచార్జ్ తాతనేని శివకుమార్ నాయుడు,వాణిజ్యభాగం దామోదర్ నాయుడు,ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, నాగ సుబ్బయ్య, వెంకటేశ్వర్ నాయుడు, ఎంపిటిసి మోహన్ బాబునాయుడు, రాయచోటి మండల క్లస్టర్ ఇంచార్జ్ మాదేవపల్లి రమణారెడ్డి, అన్నమయ్య జిల్లా బీసీ సాధికార అధ్యక్షులు ముంబై దుర్గా, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ నాయక్,ఎస్టీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు జయరాంనాయక్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాయచోటి ప్రధాన కార్యదర్శి శివ శంకర్, టిడిపి సీనియర్ కాపు సంఘం నాయకులు చెన్నంశెట్టి వెంకటరమణ,రామానుజులు యూసుఫ్, చంద్రమౌళి, అభి సాహెబ్, అబ్రిడ్జ్, రెడ్డి శేఖర్ రాజు, సుధాకర్ రాజు, రెడ్డి మల్లప్పనాయుడు, రమేష్ నాయుడు, రమేష్ రాజు, నాగసుబ్బయ్య, ఓబయ నాయుడు, వెంకటేష్, ఇస్మాయిల్, సుబ్బరామ, రామతుల్లా, చలపతి నాయుడు, శ్రీనివాసులు, మేకల మహబూబ్ బాషా, రాజన్న, లక్ష్మీనారాయణ, విశ్వనాథ, వెంకటరమణ, రామరాజు, జిగిలి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గొప్ప యుగపురుషుడు

రాజంపేట టిడిపి అభ్యర్థి గంట నరహరి

విశాలాంధ్ర-బి కొత్తకోట: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గొప్ప నాయకుడని రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం అభ్యర్థి గంట నరహరి అన్నారు బుధవారం బి. కొత్తకోటలో ఎన్టీఆర్ 27 వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే శంకర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి చౌక్ లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లోనే తెలుగువారి గుండెలలో చిరస్థాయిగా నిలిచి పోయిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కె దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి కార్యదర్శి దేవరింటి కుమార్ నాయకులు సుకుమార్ ఎండి మస్తాన్ కనకంటి ప్రసాద్ కుడుము రంజిత్ కుమార్ నాగలాంబిక మొటుకు శివ తదితరులు పాల్గొన్నారు

ఊపిరాడిక రెండేళ్ల బాలుడు మృతి

విశాలాంధ్ర-మదనపల్లి: జ్వరం అధికంగా రావడంతో ఆయాసానికి గురై ఊపిరాడక రెండేళ్ల బాలుడు మృత్యువాత పడ్డాడు. మదనపల్లి మండలంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటనపై జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం బసినికొండ పంచాయితీ, మొలకలదిన్నె క్రాస్ లో ఉంటున్న దంపతులు రాజు భారతీయుల కుమారుడు ప్రభు రెండు సంవత్సరాలు బాలుడు రెండు రోజులుగా అధికచవరంతో బాధపడుతున్నాడు. సాయంత్రం దగ్గు జ్వరం అధికం కావడంతో ఊపిరాడక తీవ్ర అస్వసతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు బాలుడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రభు కన్నుమూశాడు. తన కుమారుడు ఇక లేడిని తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా వినిపించడం సూపర్ ల హృదయాలను కలిసి

పేకాటరాయుళ్ళు అరెస్టు

విశాలాంధ్ర -పెద్దమండ్యం:మండలము లోని శివపురం. పంచాయతీ సమీపాన గురువారం ఎస్ ఐ వెంకటేష్ తన సిబ్బంది తో పేకాట స్థావరాలపై దాడి చేచి నాలుగు రిని అరెస్టు చేచి వారి వద్ద నుండి 4100 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలోపోలీసులు సిబ్బంది పాల్గొన్నారు

చిరస్మరణీయుడు తారక రాముడు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:సినీ నటుడు గా, ముఖ్యమంత్రిగా చెరగని ముద్ర వేసుకున్న చిరస్మరణీయ్ములు విశ్వ విఖ్యాత నటసార్వభౌమ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి (రాముడు) కొనియాడారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని మండిపల్లి భవన్ నందు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి అయన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అన్నారు. పేదల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు తారక రాముడు అన్నారు. పేద ప్రజల కోసం దేశంలోనే తొలిసారిగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రెండు రూపాయిలకే కిలో బియ్యాన్ని ప్రవేశ పెట్టడం, పూర్తి మద్యపాన నిషేధం వంటి బృహత్తరమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, జాతీయ రాజకీయాలను సైతం సరికొత్త దిశా నిర్దేశం చేశారన్నారు. అయన అడుగుజాడల్లో నడిచే టీడీపీ అధినేత చంద్రబాబు ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చీర్ల సుధాకర్, శివారెడ్డి, ఆంజినేయులు రెడ్డి, పదిలం శివ, మస్తాన్ వలి పాల్గొన్నారు.

కలికిరి లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-కలికిరి: పీలేరు నియోజకవర్గం కలికిరి స్థానిక క్రాస్ రోడ్ కూడలి లో మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 27 వ వర్ధంతి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఉపాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి మాజీ ఎంపీపీ రహమతుల్లా తెలుగుదేశం పార్టీ పీలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగస్తీశ్వర్ మండల ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాస్ వర్మ సహదేవ రెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి లాయర్ రాంప్రసాద్ ధరణి సత్యారెడ్డి ఎల్లప్ప లేపాక్షి అసలం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు అఫ్రోజ్ భాష సనావుల ఐటిడిపి షబ్బీర్ హుస్సేన్ టీడీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి హనీఫ్,సుభాహన్, జాకిర్, శైదుద్దీన్, మొహమ్మద్, సోము, అఫ్రిద్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

విశాలాంధ్ర-రామసముద్రం: సంక్షేమ పథకాలకు సృష్టికర్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక చెక్ పోస్టుకూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పేదల పెన్నిధిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ రాజంపేట కోశాధికారి సీతప్ప కృష్ణంరాజు యాదవ్ శ్రీనివాస్ గౌడ్ కొండూరు నారాయణరెడ్డి రెడ్డప్పశివశంకర్ రాజేష్ డాక్టర్ శివ బిసి సెల్ నాయకుడు వెంకటరమణ మాజీ సర్పంచ్ రెడ్డప్ప అమరప్ప వెంకటరమణారెడ్డి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

శ్రీధర్ సేవలు మరువలేనివి:ప్రిన్సిపాల్



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న కె. శ్రీధర్ 13 జనవరి 2023న శుక్రవారం ఆకస్మికంగా మరణించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభ ఏర్పాటు చేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీధర్ మృతి భాదాకరమన్నారు.కళాశాల అభివృద్ధి కోసం విద్యార్థుల అభ్యున్నతికి పరితపించే మంచి మనిషి అని కొనియాడారు.ఆయన సేవలు మరవలేమన్నారు.అధ్యాపకులు మాట్లాడుతూ మన మధ్యలో తిరుగుతూ మంచి మనిషి మరణం విషాదకరమన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీధర్ మృతికి సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

పడిపూజకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

విశాలాంధ్ర-పీలేరు: శబరిమలైలో మకరజ్యోతి అనంతరం వైభవంగా జరిగే పడి పూజ కార్యక్రమానికి పీలేరుకేవీ పల్లె నుంచి పలువురు అయ్యప్ప స్వామి భక్తులు తరలివెళ్లారు. బుధవారం ఉదయం పీలేరులో అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టారు. అనంతరం అయ్యప్ప స్వామి శరణాలు స్మరిస్తూ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు సహదేవరెడ్డి, జయరామచంద్రయ్య, బాబు, రోహన్, కిషోర్, రెడ్డి మోహన్ రెడ్డి, కృష్ణయ్య, చంద్రశేఖర్ స్వామి, రాచకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేధావుల ఫోరం కన్వీనర్‌గా జీవానందం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:స్థానిక ప్రీతమ్ రెసిడెన్సీ లో ఏర్పాటుచేసిన వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా కె.జీవా నందంను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.తనమీద నమ్మకముంచి తనకు బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర ఉద్యోగ సంఘ నాయకులు వివిధ వడ్డెర సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు మరియు కుల బంధువులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మేధావుల మౌనం సమాజానికి ప్రమాదకరమని మౌనం వీడి సమాజంలో జరుగుతున్న తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపి సమాజానికి తెలియజేసిన బాధ్యత మేధావులదేనని ఆయన అన్నారు.మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా ప్రవర్తిస్తానని ఆయన భరోసా ఇచ్చారు త్వరలో రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రతి జిల్లాకు ప్రాతినిధ్యం వహించేలా మేధావుల పోరాన్ని విస్తరించి ప్రకటిస్తానని ఆయన అన్నారు.

ఘనంగా ఎన్టీ రామారావు వర్ధంతి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేట గువ్వలచెరువు పలు గ్రామాలలో బుధవారం ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగుజాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహోన్నతమైన మహనీయుడి ఎన్టీ రామారావు అని అన్నా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆజామ్. హరిప్రసాద్. కుమార్. షంషీర్. జాఫర్ ఖాన్. ఉదయ్. మహమ్మద్ .పర్వేజ్. తదితరులు పాల్గొన్నారు.

మీట్స్ కళాశాలను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల ను అన్నమయ్య జిల్లా ఎస్.పీ హర్ష వర్ధన్ రాజు సందర్శించారు. ఈ నెల 22 న జరిగే పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలను మిట్స్ కళాశాల నందు నిర్వహిస్తున్నట్లు, ఆ పరీక్ష ఏర్పాటులను పరీక్షించడానికి వచ్చినట్లు ఆయన అన్నారు. కార్యక్రమం లో డిఎస్పీ కేశప్ప, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయం (వేణు మహల్లో) టిడిపి వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆయన చిత్ర పటానికిపూల మాలలు వేసి నివా ళులర్పించి స్మరించు కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి, తెలుగు జాతి ఖ్యాతి, కీర్తిని దశ దిశలా వ్యాపింపజేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కే దక్కిందని అన్నారు. పార్టీ పెట్టిన 9నెలలకే రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేసిన ఎన్టీఆర్ అన్నారు.అనంతమైన ప్రజాభిమానం,అనితర సాధ్యమైన విజయాలుఎన్టీఆర్ కృషికి తార్కాణాలు అన్నారు.అనంతరం ఎన్టీఆర్ అమర్ రహే, కిషోర్ కుమార్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.కోటపల్లి బాబురెడ్డి, వి. శ్రీకాంత్ రెడ్డి, పురం రామమూర్తి,మేళ్లచెరువు సుబ్రమ్మ,డి. సురేష్ కుమార్ రెడ్డి,(కంచి సూరి) అమరనాధ రెడ్డి,చాపల సురేంద్ర, లక్ష్మీకర్, షౌఖత్, స్పోర్ట్స్ మల్లి,డి. వెంకటరమణ రెడ్డి,చిన్నా,వసంతల రాజా,వరంపాటి రెడ్డెప్ప రెడ్డి,సుభాష్,రెడ్డిముని,సామియానా జయచంద్ర రెడ్డి,ఎన్టీఆర్ నఫీస్,కేజీన్ రెడ్డిబాషా,చాన్ బాషా,మస్కట్ అల్లా బకష్, కాజాపీర్,హనీఫ్, అభిద్ ఆలీ,మస్తాన్, పద్మావతినగర్ మురళీ మోహన్, కే. సురేష్,ఖాదర్, అబ్దుల్లా, గాండ్ల విజయ్ కుమార్,అబ్బవరం శ్రీనివాసులు,చెన్నారెడ్డి కాలనీ హరి, రమణ, శీనా పాల్గొన్నారు.

ఎస్సీ , ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి
దళిత గిరిజన సంఘాల అభ్యర్థన

విశాలాంధ్ర-పీలేరు : దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని యధాతధంగా అమలు చేయాలని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ 2023 జనవరి నెల 23వ తేదీకి నిర్ణీత పదేళ్ల కాలపరిమితి ముగుస్తున్న దృష్ట్యా ప్రభుత్వం ఆలోచన చేసి చట్టం పటిష్ట అమలుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ చట్టం ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ ను తిరిగి ఆమాలయ్యేటట్లు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఇతర సామాజిక వర్గాల స్థాయికి ఎస్సీ, ఎస్టీ వర్గాలను ఉన్నత స్థాయికి తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు దీనివల్ల చట్టం నిరూపయోగంగానే మిగిలిపోయిందన్నారు. కనీసం ఇప్పటికైనా అనుకున్న లక్ష్యం నెరవేరలేదని ఘనంకాలు చెపుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం లెక్కలు ఆధారంగా చేసుకుని ఈ చట్టాన్ని కాల పరిమితులతో పని లేకుండా నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరే వరకు ఈ చట్టం అమల య్యేలా చూడా లన్నారు. గతంకంటే అత్యధిక మంది ఎస్సీ, ఎస్టీలు నిరుపేదల జాబితాలోకి వెళ్లి పోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి శాసనసభలో తీర్మానం చేయాలని ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని యదాతదంగా అమలయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లి కార్జున, భారతీయ అంబేద్కర్ సేన పీలేరు మండల అధ్యక్షులు తంగేళ్ల నాగేంద్ర,రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, మాలమహానాడు సీనియర్ నాయకులు కె,గట్టప్ప, జి,విజయ్ పాల్గొన్నారు.

20న శ్రీ దుర్గా స్వామీజీ చతుర్ధ ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠ రావుపేట గ్రామం సమీపంలో శ్రీ దర్బారు సాయి నగరంలో వెలసిన దుర్గా స్వామీజీ చతుర్ధ ఆరాధన ఉత్సవాలు జనవరి 20వ తేదీ శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమవుతున్నట్లు దర్గా స్వామీజీ భక్తులు తెలిపారు. గురువుల చతుర్ధ ఆరాధన మహోత్సవాలు ఇదే శుభకృత్ నామ సంఎర పుష్య కృష్ణ చతుర్దశి - అమావాస్య నందు గురుదైవ అనుగ్రహంతో నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు గంగపూజ, కలశ స్థాపనము, పుణ్యా హవాచనము, రుద్రాభిషేకము, మహా మంగళ హారతి సాయంత్రం: గురుపూజ, విష్ణు సహస్ర నామా ర్చన, సత్సంగము, మహా మంగళహారతి, సాయంత్రం 4 గంటలకు ఉయ్యాల ఉత్సవము జరుపబడును శనివారము, ఉదయం 7 గంటలకు కలశపూజ, సద్గురు పూజ, రుద్రాభిషేకము, గణపతి, నవగ్రహ, రుద్ర, సద్గురు హెూమములు, పూర్ణాహుతి, మహామంగళహారతి, సత్సంగము, ప్రసాద వితరణము. సాయంత్రం పల్లకి మెరవణి ఉత్సవము జరుపబడునని పై కార్యక్రమాలు బెంగుళూరు వేదపండితులచే నిర్వహిస్తామని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన మహోన్నత వ్యక్తి విశ్వ విఖ్యాత నటసర్వభౌమా దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి రమేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు లు కొనియాడారు. ఎన్టీఆర్ 27 వ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం మండలపరుదిలోని దిగువ అబ్బవరం కమ్మపల్లి సమీపంలో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ సేవలను గురించి కొనియాడుతూ నినాదాలు చేశారు.అనంతరం రమేష్ కుమార్ రెడ్డి, ప్రసాద్ బాబు లు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలను గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అన్నారు. సినిమా రంగంలో తిరుగులేని అగ్ర హీరోగా నటించిన ఆయనను కోట్లాది మంది దైవ స్వరూపంగా భావించారని అన్నారు. ప్రజల కోరిక మేరకు తెలుగుదేశం పార్టీని స్థాపించి అఖండ మెజారిటీతో గెలుపొంది ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించి కొత్త అధ్యయనం స్థాపించారని అన్నారు. బడుగు బలహీనవర్గాలకు ఆశాజ్యోతి గా నిలబడ్డారన్నారు. మండల వ్యవస్థను తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు చేర్చారన్నారు. వెనుకబడిన కులాల అభివృద్దే అయన అభిమతంగా పాలన సాగించారన్నారు. అయన అడుగు జాడల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ పలుమార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని తెలిపారు.రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ అశయాలు కొనసాగాలంటే చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం వుందని,మన రాష్ట్రం మళ్ళీ సక్రమ మార్గంలో పేనించలన్నా అయన ముఖ్యమంత్రి కావాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా,మడలాధ్యక్షులు మురికినాటి సుబ్బారెడ్డి, బీసీ సాధికారిత రాష్ట్ర పాల ఎకరి కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, మట్లి సర్పంచ్ నాగార్జునాచారి,గుర్రం సుబ్బయ్య, గుడె నాగభూషణం టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పేదలకు బృహత్తర వరం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పేదలకు బృహత్తర వరమని, ప్రతి పేద బడుగు బలహీనవర్గాల ప్రజలు వినియోగించుకొని లబ్ధి పొందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష అన్నారు. బుధవారం కడప నగరంలోని శ్రీశ్రీ హెూలిస్టిక్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్ ను అయన ప్రారంబించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది కి, ఆరోగ్య మిత్ర బృందానికి పలు సూచనలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్వానెల్మెంట్ హాస్పిటల్లో కూడా ఆరోగ్య మిత్ర హెల్ప్ డెస్క్ ను మెరుగులు దిద్దుతూ నూతనంగా ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తపన పడుతున్నారో ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీలో మెరుగైన వైద్యం అందిస్తూ, ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కానీ రోగాలకు, అలాంటి వైద్య చికిత్సలకు కేవలం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ కే నాగరాజు, హెూలిస్టిక్ ఆసుపత్రి డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ క్రాంతి కుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ బాల సుబ్రమణ్యం, జిల్లా మేనేజర్ రమేష్, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్ రామారావు, ఆరోగ్య మిత్ర సుబ్బరాజు, స్వర్ణ, ప్రశాంతి, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్.ఆర్.ఐ. తోట కృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

11మంది
కోడి పందెం రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర - మదనపల్లి: కోడి పందెం ఆడుతున్న 11మందిని మదనపల్లి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. పందెం రాయుళ్ల అరెస్టుకు సంబంధించి సీఐలు సత్యనారాయణ, శివాంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం, మాలెపాడు పంచాయతీలో పెద్ద ఎత్తున కోడి పందెం ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందడంతో మదనపల్లి రూరల్ పోలీసులు సిబ్బందితో వెళ్లి, కోడిపందెం స్థావరంపై దాడుల నిర్వహించి 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన పందెం రాయుళ్ల వద్ద నాలుగు పందెం కోళ్ళు, 3,290 నగదు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు

వచ్చేది టిడిపి ప్రభుత్వమే: పుత్తా
పుత్తా సమక్షంలో 105 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - కమలాపురం : రానున్న ఎన్నికల్లో వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని ఎవ్వరూ ఎలాంటి భయాలకు తలొగ్గకుండా పార్టీ గెలుపునకు కృషి చేయాలని అందరికీ అండగా పార్టీ, తాను తోడుగా ఉంటానని అర్ధరాత్రి వచ్చి తలుపు తట్టినా మీకోసం పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కమలాపురం పట్టణంలోని అప్పాయపల్లెకు చెందిన బోయిళ్ళ శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 80 కుటుంబాలు, వీరపునాయునిపల్లె మండలం ఎన్.పాలగిరి గ్రామానికి చెందిన రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలో చేరారు. సొంత జిల్లా వాడిని ఒక్క అవకాశం ఇవ్వండంటూ వేడుకొని నేడు రాష్ట్రంలోని చిన్నా పెద్దా, కలమతా తేడా లేకుండా అందరినీ నయవంచన చేసి తన సొంత ఖజానాను నింపుకుంటూ ప్రజలను అష్ట కష్టాలకు గురి చేస్తున్నారన్నారు. ఇవన్నీ గమనించిన ప్రజలందరూ తమ పార్టీ వైపే మొగ్గ చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెద్దదర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుసేనికి ఘన సన్మానం

విశాలాంధ్ర - కమలాపురం : కడప పెద్ద దర్గా పీఠాధిపతులు హజరత్ సయ్యద్ షా ఆరిఫుల్లా హుసేని సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షు డు పుత్తా నరసింహ రెడ్డి ఆయన స్వగృహం మాచిరెడ్డిపల్లిలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం పుత్తా నరసింహ రెడ్డి అంతకుముందే స్వామి వారికి శాలువాతో సత్కరించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు పుత్తా చైతన్య రెడ్డి, పుత్తా సాయి నర సింహ రెడ్డి, మైనారిటీ నాయ కులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిలో టిడిపి నేతల రక్తదానం

విశాలాంధ్ర-మదనపల్లి: మహానేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం టీడీపీ నాయకులు మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమం టిడిపి యువజన పట్టణ అధ్యక్షులు రఘు రాయల్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా ఆసుపత్రికి చేరుకున్న టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు సుమారు150 మందికి పైగా జిల్లా ఆస్పత్రిలోని రక్త నిధి కేంద్రంలో స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొని 120 ప్యాకెట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రఘు రాయల్ ఎన్టీఆర్ సేవలను కొనియాడారు.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన మహనీయుడు, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి మహానేత నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, దొరస్వామి నాయుడు, ఆర్ జె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం లో మహిళా సాధికారతకు పెద్దపీట

విశాలాంధ్ర- జమ్మలమడుగు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్ద పీట వేసి ప్రతి గడప గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని జమ్మలమడుగు శాసన సభ్యులు ములె సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మలమడుగు మండలంలోని గూడెంచేరువు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, అధికారులతో కలిసి..గ్రామంలోని నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో గూడెం చెరువు సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, జమ్మలమడుగు మున్సిపాలిటీ కో- సభ్యులు ఫయాజ్ భాష, నాగేశ్వర్ రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైసిపి నాయకులు బలిగించిన చంద్రమౌళి,జమ్మలమడుగు సిఐ సదాశివయ్య, సచివాల అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికల గెలుపే లక్ష్యంగా కార్యకర్త పని చేయాలి: బీజేపీ

విశాలాంధ్ర - మైదుకూరు : పట్టభద్రుల ఎన్నికల గెలపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన మహనీయులను స్మరిస్తూ క్యాలెండర్లను ఆవిష్కరించారు. భాజాపా ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రని గెలిపించాలన్నారు.

జగనన్న కాలనీ లబ్ధిదారులకు అండగా సిపిఐ పోరుబాట

- జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలవాలి
- సిపిఐ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు
- నేటి నుండి సంతకాల సేకరణ
- ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ఆందోళన
- 22న విజయవాడలో మహాధర్నా
- గ్రామాల వారీగా లబ్ధిదారులతో సిపిఐ
- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు పేరుతో నిర్మాణం చేపట్టడం జరిగింది అయితే జగనన్న కాలనీలలో నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏమాత్రం కల్పించలేదని అందువలన లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే 1.80 లక్షల రూపాయలను 5 లక్షలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి అసలు వారి పోరుబాటకు సిపిఐ సన్నద్ధమైందని సిపిఐ జగనన్న కాలనీల లబ్దిదారుల ఆందోళన వడపత్రాలను కమలాపురంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ రెండు మాసాల దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టిందని ఈ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, సీఎం జగన్ ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా అందరికీ ఇల్లు అన్న నినాదంతో 2019 జులై 1 రాష్ట్రంలో 924 జగనన్న కాలనీలు నాలుగేళ్లలో 27 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామన్న జగన్మోహన్ రెడ్డి మాట మొదటి విడతగా 2019 ఆగస్టు 26న 15 15,3810 లను పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమైందని రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణం గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు మంజూరు చేసినప్పటికీ కాలనీలలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 1.80 లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోవటం లేదన్నారు. పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుందని ఇప్పటికైనా సీఎం వైఎస్ జగన్ పునరాలోచించి ఇంటికి నిర్మాణానికి ఇచ్చే వ్యయం మొత్తాన్ని ఐదు లక్షలగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నేటి నుండి ఫిబ్రవరి 22 వరకు దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టారని జనవరి 17 నుండి 30 వరకు లబ్దిదారుల సంతకాల సేకరణ 3న లబ్దిదారులతో మండలా నియోజకవర్గ జిల్లా కేంద్రాల్లో బాధితులతో వినతి పత్రాలు సమర్పణ రౌండ్ టేబుల్ సమావేశాలు ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ఆందోళనలతోపాటు అంతిమంగా ఫిబ్రవరి 22వ తేదీన విజయవాడ నగరంలో మహా ధర్నాకు సమాయత్తం అవుతున్నామనిజగనన్న కాలనీ లబ్దిదారులు వేలాదిగా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలో పరిశీలన లబ్దిదారులను నేరుగా కలిసి సంతకాలు సేకరించుటతో పాటు వ్యక్తిగత వినతి పత్రాలను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య, ఏరియా కార్యవర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, వై వెంకట రమణ, మరియమ్మ, అమ్ములు, జయకుమారి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న యశోదమ్మను పరామర్శించిన ఆర్ఆర్ సోదరులు

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని కడిరెడ్డి గారి పల్లె పంచాయతీ కొత్తపల్లె కు చెందిన బాలిసెట్టి యశోదమ్మ అనారోగ్యం కారణంగా చికిత్స చేసుకొని స్వగృహంకు రావడంతో విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డిలు బుధవారం ఆమెను పరామర్శించారు. అనంతరం ఆమె ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఆర్ కుటుం బానికి యశోదమ్మ కుటుంబానికి మొదటి నుంచి రాజకీయంగా మంచి సంబంధాలు ఉండడంతో వారు వారి కుమారులతో కలసి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిసెట్టి చంద్రమౌళి. రామోహన్ రెడ్డి, బాలకృష్ణ, రాజేష్ సాయినారాయణ, రమేష్, వెంకటరమణ. సిట్టి రెడ్డయ్య, కడవకూటి సుబ్బరాయుడ,. ఆజామ్, జాఫర్ వల్లి, రాజా నాయక్, మల్లికార్జున, బి కొండయ్య, వెంకటేష్,చిన్న వెంకటయ్య పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగుజాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహెూన్నతమైన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన పేరు చరిత్రలలో స్థిరస్థాయిగా నిలిచిపోతుంది అని కొని యాడారు. పేదలకు 2రూపాయలకే కిలో బియ్యం, పేదలకు జనతా వస్త్రాలు, పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు అని అన్నారు. సంక్షేమం అంటే ఎన్టీ రామారావుగారు అనే విధంగా దేశవ్యాప్తంగా వన్నె తెచ్చిన వ్యక్తి అని అన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని వెనకపడిన ప్రాంతంగా గుర్తించిన మొట్టమొదటి గుర్తించిన వ్యక్తి అన్న ఎన్టీ రామారావు అని ఆయన ప్రారంభించిన ప్రాజెక్టులు అన్ని కూడా తరువాత వచ్చిన పాలకులు టీడీపీ కాకుండా మిగిలిన పాలకులు విస్మరించారన్నారు. ఆ ప్రాజెక్టులు అన్ని త్వరగా పూర్తి చేయాలనీ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని రాయచోటి టిడిపి ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే రమేశ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగుజాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహెూన్నతమైన మహనీయుడి ఎన్టీ రామారావని కొనియాడారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఆయన పేరు చరిత్రలలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. ముఖ్యంగా పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం, వారి అభ్యున్నతి కోసం, పేదలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీ రామరావన్నారు. పేదలకు 2రూపాయలకే కిలో బియ్యం, పేదలకు జనతా వస్త్రాలు, పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. సంక్షేమం అంటే ఎన్టీ రామారావు అనే విధంగా దేశవ్యాప్తంగా వన్నె తెచ్చిన వ్యక్తి అని అన్నారు. రాయలసీమకు హంద్రీనీవా, గాలేరు నగిరి సుజల స్రవంతి, తెలుగు గంగ ప్రాజెక్టు ఏర్పాటు, రాయలసీమ ప్రాంతాన్ని వెనకపడిన ప్రాంతంగా గుర్తించిన మొట్టమొదటి గుర్తించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని అన్నారు. అనంతరం రక్తదాన శిబిరానికి వచ్చిన వందలాది మందికి మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా , మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి , రాయచోటి రూరల్ టిడిపి అధ్యక్షులు మురికినాటి సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటీసి నర్సారెడ్డి , మాజీ కోఆప్షన్ నెంబర్ అజంతుల్లా , బడుగు వాసు దేవుడు , రామకృష్ణ గౌడ్ , సర్పంచులు కేశవయ్య , మాజీ ఎంపీటీసి చంద్రాయుడు, ధర్మరాజు , డాక్టర్ షఫీ నాయక్, నాగేంద్ర రాజు , దిలీప్ రాజు, మంజూర్ , రిజ్వాన్ , బోనాల ధన , టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు రక్తదాన శిభిరం లో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రింటర్స్ యజమానికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: రోడ్డు ప్రమాదంలో ప్రింటర్స్ యజమాని తీవ్రంగా గాయపడ్డ సంఘ టన బుధవారం కర్ణాటక సరిహద్దులో చోటుచేసు కుంది.. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు.. మదనపల్లి పట్టణం సత్య సాయి కాలనీలో కాపురం ఉంటున్న శివయ్య అలియాస్ శివ తిరుపతిలో ప్రింటర్స్ నిర్వహణ చేస్తున్నాడు. ఈ క్రమంలో స్వగ్రామమైన మదనపల్లికిసంక్రాతి పండుగ కోసం వచ్చాడు. బుధవారం సొంత పనిమీద కర్ణాటక సరిహద్దులోని రాయలపాడుకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులో వస్తుండగా, మార్గ మధ్యంలోని చీకిల బైలు సరిహద్దు చెక్పోస్ట్ వద్ద ఎదురుగా వస్తున్న లారీకి సైడ్ ఇవ్వబోయి గొంతులో పడి తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితులని 108 సిబ్బంది మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని, డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి తరలించారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర తెలిపారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర -మదనపల్లి: ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా కర్ణాటక ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన చీకల బైలులో సర్పంచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు జయరామ నాయుడు పాల్గొన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువలేని నాయకుడు ఎన్టీఆర్ ని కొనియాడారు. ఆయన చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు నేటికీ ప్రజాధరణ పొందు తున్నాయని గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలో తీసుకువచ్చి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డప్ప, సుబ్బిరెడ్డి, లక్ష్మమ్మ, శెట్టిపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్ రెడ్డి, చెన్నయ్య, సత్రం వెంకటరమణ, పెంచుపాడు స్వామి, జెవి రమణ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు లేనివాహనాల తనిఖీ

విశాలాంధ్ర-కెవిపల్లి: కంభం వారిపల్లి మండలంలో రికార్డులు సరిగా వుండాలనే ఆశయంతో ఎస్ఐ లోకేష్ బుధవారం తన సిబ్బంది ద్వారా తనిఖీలలో భాగంగా ఇన్సూరెన్స్, ఆర్సీ, హెల్మెట్, ఆటోల డ్రైవరుకు యూనిఫాం, అధిక లోడు వేయడం, ఎలాంటి వాటికీ తావు లేకుండా ఆధారాలు ఖచ్చితంగా వుండాలని తన సిబ్బందితో వాహనాలకు సరిగా పత్రాలు లేకుంటే జరినామాలు విధిస్తామని వాహన దారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏస్ఐ,లోకేష్, ఏఎస్ఐ,హేడ్, కానిస్టేబుల్, పోలీసు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

విశాలాంధ్ర- జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలంలోని ధర్మాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులు జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. దానవులపాడు గ్రామంలో మృతుని బంధువులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదానికి కారణమైన దేవగుడికి చెందిన టిప్పర్ యజమానులు ఎటువంటి పరిహారం చెల్లించకపోగా లక్షా, రెండు లక్షలు అని మృతులకు వెలకట్టారని తెలిపారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీఎం జగన్ ప్రత్యేక చొరవతో కుటుంబాలకు 5 లక్షల అందజేయడం చాలా అభినందనీయమని మృతుల తరపు బంధువులు లక్ష్మిరెడ్డి తెలియజేశారు.